
# విహంగాలు

డి.వి.రావు



"ఓసే, సోమాలూ! మన సిన్న జమీందారుగార సిన్న రానీగారు యిడాకు లిచ్చేసుకున్నారటనే" అన్నాడు వీరిగాడు సాయంత్రం పనిలోనుండి వచ్చి రాగానే సోమాలు అని పిలువబడుతున్న పెళ్ళాము శ్యామలమ్మతో విడాకులంటే అర్థం తెలియని సోమాలు 'ఏమిటి నువ్వంటున్నది' అ మొహంపెట్టి చూచింది వీరిగాడివైపు.

"ఏమిటే, ఎర్రి మొగమా, అలా సూత్తుండావు సిన్న జమీందారుగారు, సిన్న రానీగారు ఒదిలేస గున్నారట ఓరి నారిని." అని వివరంగా చెప్పాడ వీరిగాడు.

"అయ్యో! పండుబోటి సంసారం. ఆరికి పోయే కాల మేమొచ్చిందట. మొన్న మొన్నటివరక చెట్టపట్ట లేసుగొని సిలకా గోరింకల్లా పొలానికొచ్చి సూసి పోతూండేవారు నువ్వు సెప్తున్నది నత్తమేనా ?"

"నా కేమొచ్చిందే అబద్దమాడితే ? ఊరంతా గుప్పు మంటూంటే. మా బ్లాకు మనుసులంద రికీ ఈయాళ ఈ సంగతి తప్పితే మరో ఊసు లేదు"

"కలసిపోయి ఓట్టై పోయిన ఆడదీ, మగాడూ ఒదిలేసుగోడం అంటే ఏవిటోగా ఉంది. పైగా అరికేటి లోటని ?" పురాణాలలో పతివ్రతల కథలన్నీ జీర్ణించుకున్న సోమాలు నమ్మకం లేదన్నట్టుగా అన్నది.

"తప్పంతా సిన్న రానీగారిదేనని అంతా అంటుండారు ఆ యమ్మ పట్నంలో పెద్ద పెద్ద సదువులు సదివి ఆ బతుకుకి అలవాటు—పడిపోయిందట సిన్నాయనగారు కూడ పెద్ద సదువులు సదివినా ఆయనకు మన పల్లెటూరు అంటే ఇట్టమట ఇయే అందంగా ఉంటాయట. ఆవిడగారు యిక్కడ బతుకులో యిసిగిపోయి పట్నం పోయి కాపురం పెడదామందట. ఆయన ససేమిరా వల్లకాదన్నాడట దానితో ఆ యమ్మ మన కతగదు యిడిపోదాం అందట ఇయాళ యిడాకులిచ్చేసుకున్నారు"

మన దేశంలోని లెక్కలేనన్ని పల్లెటూళ్ళలో అదొకటి. అయితే ఆ చుట్టుప్రక్కలున్న మరికొన్ని గ్రామాలతో పోలిస్తే కొద్దిగా పెద్దది. పంటల కాలంలో ఎవరైనా ఆ గ్రామం వస్తే ఎటు చూచినా కనుచూపు మేరలో పచ్చటి వరి చేలు కనుల పండువుగా కనిపిస్తాయి. ఆ గ్రామానికి నలుదిక్కుల రెండుమూడు మైళ్ళ దూరంలో మరి కొన్ని చిన్న గ్రామాలున్నాయి. రెండు పట్టణాలను కలిపే బస్సుమార్గం ఆ గ్రామంగుండా పోతోంది అప్పటికే ఒక మాధ్యమిక పాఠశాల, పర్మనెంటు పోస్టాఫీసూ ఉన్నాయి. వర్షా కాలం తప్పిస్తే అన్ని రోజులలోను టూరింగు సినిమాల వాళ్ళు ఏవో చిత్రాలు చూపిస్తూనే ఉంటారు. ఈ మధ్యనే ఎలక్ట్రిసిటీ కూడ వచ్చింది. బ్లాకు డెవలెప్‌మెంటువారు ఒక ఆసుపత్రికి, మాధ్యమిక పాఠశాలను ఉన్నత పాఠశాలగా తయారు చేయడానికి కావలసిన భవనాలకు పునాదులు వేసి పని ప్రారంభించారు. ఈ కారణాల వల్ల ఆ గ్రామం ప్రాముఖ్యత బాగా పెరిగింది. ఏనాటికైనా తమఊరు 'మునిసిపాలిటీ' అయి తీరుతుందని అక్కడ ప్రజలు కలలు కంటుంటారు.

వీరిగాడు, సోమాలు దంపతులు కాగానే బ్రతుకు తెరువును వెదుక్కుంటూ వచ్చి ఆ ఊరిలో స్థిర పడ్డారు. వీరిగాడికి పాలేరు, పొలం—పనులనుండి తాపీపనివరకు చాల పనులు వచ్చు. అందుకే సోమాలుకు మూడేళ్ళ కాపురంలోను తన మొగుడు ఎన్నో సార్లు ఎందరో సినిమాహీరోలను జ్ఞప్తికి తెచ్చాడు! అవకాశాలను బట్టి లాభదాయకమైన పని చేస్తుంటాడు. ఈ ఊరు వచ్చిన కొద్దిరోజుల్లోనే సొంత పాకకూడ వేసుకున్నారు జమీందారుగా రిచ్చిన స్థలంలో. ఏ పనీ దొరకనప్పుడు జమీందారుగారి ఇంట్లో ఏదో పని ఉంటూనే ఉంటుంది వీరిగాడికి. సోమాలుకూడ ఊరికనే పల్లుదాచుకోదు. సేద్యం పనులు—ప్రారంభమైతే విత్తుజల్లులు, కలుపు తీయడాల దగ్గరనుండి ధాన్యం పురుకెక్కేవరకు పుష్కలంగా పని దొరుకుతుంటుంది. అవి లేనపుడు తనుకూడ జమీందారు గారింటికే వెళ్ళి చిల్లర పనులు చేస్తుంది ఇద్దరూ కూడ ఎంతో నమ్మకంగా పనిచేసే వారవడంవల్ల జమీందారుగారింట్లో ఏ పనికైనా తలలో నాలుక లయ్యారు. తాము ప్రత్యేకంగా జీతానికి వారి దగ్గర పనిచేయకపోయినా, వారే తమ యజమానులన్నట్టుగా భక్తి శ్రద్ధలు ప్రదర్శిస్తుంటారు. జమీందారు కుటుంబంకూడ వీరిని ఎల్లపుడు ఆప్యాయతతో పలుకరిస్తూ సొంతమనుషులలాగే చూసుకుంటారు

పొలాలలో కోతలు ప్రారంభమవడంవల్ల సోమాలుకు ఈ మధ్య రోజూ చేతినిండా పని ఉంటోంది. బ్లాకు డెవలెప్‌మెంటువారి భవనాల పని ప్రారంభమైన నాటినుండి వీరిగాడు అక్కడే చిన్న తాపీ—మేస్త్రీగా పనిచేస్తున్నాడు ప్రొద్దుపొడవగానే చద్ది తిని పొలంపనికి పోయి సూర్యుడు నడినెత్తి కొచ్చేటప్పటికి వంటపని చూచుకోడానికి తిరిగి యింటికి వస్తుంది సోమాలు. కాని వీరిగాడి విషయంలో ప్రొద్దుపొవడానికి, పని—ప్రారంభానికి సంబంధంలేదు. అది యింజనీర్లమీద, వోవర్సీరు మీద ఆధారపడి ఉన్న పని. స్నానాలు, కాఫీలు తాపీగా ముగించుకొని ఏ తొమ్మిది గంటలకో వస్తాడు ఓవర్సీరు. పని ప్రారంభమవడానికి తొమ్మిదన్నర అవుతుంది. అందు లన వీరిగాడు కూడ తన పనులు తాపీగానే కానిస్తుంటాడు. సా-

ణంగా సోమాలు తన పనికి పోయేటప్పుడు వీరిగాడి మంచం మీదనుంచి లేవగొట్టి 'పండుపుల్ల అందిస్తుంది. మధ్యాహ్నం సుమారు ఒంటిగం సమయాన వీరిగాడికి ఒక గంట విరామం దొరు తుంది. అది కలిపిన సిమెంటు మన్నం, కాంక్రీటు బట్టి ఉంటుంది. కలిపిన దంతా పూర్తయిన త వాత గాని, విరామం తీసుకోడానికి వీలుండదు అప్పుడు తిరిగి ఇంటికి వెళ్ళేసరికి సోమాల ఉన్నది వండి తనకోసం ఎదురు చూస్తుంటుంది వండుకున్నది తింటూ, మాటలను నంజుకొంటూ ఆమందాన్నదాన్ని అనుభవిస్తారు ఆ దంపతులిద్దరు తినడం ముగిసిన తరువాత తిరిగి యిద్దరూ త తమ పనులలోకి పోతారు. వీరిగాడు రావడ ఎప్పుడైనా మరీ ఆలస్యమైతే తనే వండినదాని మూటగట్టి తీసుకెళ్ళి యిచ్చి తనపనికి పోతుం సోమాలు.

జమీందారు గారింట్లో ఆ సంఘటన జరిగి రోజునుండి వీరిగాడు యింటికి వచ్చిన ప్ర సాయంత్రం విడాకుల గురించి రకరకాల కబుర్ మోసుకువచ్చి సోమాలుకు చెబుతుండేవాడు. త చేత పని చేయిస్తున్న ఓవర్సీరు క్రొత్తగా పని చేరిన ఒక పడుచుకుర్రాడు. ప్రపంచంలో జరి ఎన్నో వింతలు విశేషాలు ఎక్కడెక్కడో యింగ్లీష పుస్తకాలు, పత్రికలలో చదివి పనివాళ్ళను చుట్టూ వేసుకుని ఉత్సాహంతో లెక్చర్లివ్వడం అతనికి ప పాటి జమీందారుగారింట్లో విడాకులు జరిగినట్ల మొట్టమొదట తెలిసినపుడు అదేమంత విం విషయం కాదని తేల్చి పారేశాడు ఓవర్సీరు కుర్రాడు విడాకుల విషయంలో మన దేశం ఎంతో ముందం వేయవలసి ఉందని గట్టిగా వక్కాణించాడు. అప తృప్తితోను, అయిష్టాలతోను, అనుమానాలతోను భార్యాభర్తలు బ్రతికేకంటె విడాకులిచ్చుకుని విడిపోయి ఉండటం మేలన్నాడు ఆ నాటినుండి ఏ రకమై

(తరువాయి ... పేజీ చూడండి)



"...ఇంద సిగిరెట్టు! కాని అయిపోయింతర్వాత కాల్చేశానంటూ కాక..."

కబుర్లు ప్రారంభమైనా విడాకులమీద చర్చతో తప్ప అంతమయ్యేవి కావు. ఓవర్సీరు కుర్రాడి ధర్మమా అని విడాకుల విషయంమీద చాల జ్ఞానాన్ని సముపార్జించు కున్నారు అక్కడి పనివాళ్ళంతా. ముఖ్యం అమెరికా దేశపు సినిమాతారల జీవన విధానము (విడాకులకు సంబంధించినంతవరకు) అమితంగా ఆకర్షించింది వాళ్ళను.

భర్త నిద్రలో గురక పెడుతున్నందువల్ల విడాకులు తీసుకున్నదట ఒకతార.

గులాబీలంటే పరమ అయిష్టం ఒక తారడికి. అవంటే పరమ ప్రాణం అతని భార్యకు. విడాకులు తీసుకున్నారు.

ఒక నటీమణి తనకు జరిగిన ఒకానొక సన్మానానికి తనభర్త నలిగిన (కొద్దిగా) కోటుతోను, నిగనిగలాడేటట్టు పాలీషు పెట్టని బూటుతోను హాజరడం తనకు తలకొట్టేసినంత అవమానంగా భావించి భర్తదగ్గరనుండి విడాకులు పుచ్చుకొంది

ఒక నటుడికి వో సుప్రభాతాన తనభార్య వయసు మళ్ళిన స్త్రీగా కనిపించింది. విచారించి చూస్తే కారణం ఆమె వాడుతున్న (కంపెనీ) స్నో, పౌడర్లని తేలింది. ఆమె వాటిని విడనాడడానికి నిరాకరించడం వలన ఆ నటుడు విడాకులు తీసుకున్నాడు తనభార్య దగ్గరనుండి.

భర్త మరొక వూరు వెళ్ళుతూ (కొన్ని గంటల పాటు !) ప్రేమ పురస్కారంగా తనకు ముద్దీయడం డం మరచిపోయినందున తనపై ప్రేమ నశించిన దనడానికి తార్కాణం మరేమి కావాలని ఆభర్తను విడాకు లడిగింది మరొక నటీమణి.

ఇలా ఎన్నెన్నో విషయాలు విని ముక్కుమీద వేలేసుకున్నారు అక్కడి పనివాళ్ళంతా. ఈ విషయాలన్నీ వినేసరికి ఒక అనుమానం మొలకెత్తింది వీరిగాడికి. ఉండబట్టలేక అడిగేశాడు ఓవర్సీరు కుర్రాడిని.

"మరిగంటే, తెలీక అడుగుతాను. యిలా యిడిపోయిన ఆ మడుసులంతా యిక బతికినంత కాలం ఒంటిరిగానే ఉండిపోతారా ?"

పెళ్ళున నవ్వాడు వోవర్సీరు కుర్రాడు వీరిగాడి అజ్ఞానానికి. విడమర్చి యిలా చెప్పాడు. "విడాకులలో ఉన్న లాభాలు నీకేమీ అర్థంకాలేదు. విడాకులు తీసుకొని విడిపోగానే ఆడామగాకూడా తిరిగి పెళ్ళికాని వాళ్ళలో జమ అవుతారు. మనం పెళ్ళికాని అమ్మాయిలను 'కుమారి ఫలానా, ఫలానా,' అన్నట్టుగానే అమెరికాలో విడాకులు పుచ్చుకున్న తరువాత ఆడవాళ్ళు 'మిస్ ఫలానా ఫలానా' అని పిలువ బడుతారు. వాళ్ళు తిరిగి తమకిష్టం వచ్చిన వాళ్ళను మళ్ళీ పెళ్ళి చేసుకోవచ్చును. మళ్ళీ విడాకులు తీసుకోవడం సంభవిస్తే మరొకసారి పెళ్ళి చేసుకోవచ్చు. వయసుతో నిమిత్తంలేదు. నీకు తెలియదేమో ! ఇంతవరకు నలుగురు భర్తలకు విడాకులిచ్చి అయిదవ భర్తను పెళ్ళి చేసుకున్నది ఈ మధ్య ఒక హాలీవుడ్ తార."

ఏ రోజు కారోజు తను విన్న సంగతులన్నీ పొల్లుపోకుండా పట్టుకొచ్చి చెప్పేవాడు వీరిగాడు సోమాలుకు. మ్రాన్పడిపోయి వినేది సోమాలు. అవేమీ సరదా అయిన కబుర్లుగాను, మామూలు విషయాలు గాను అనిపించేవికావు సోమాలుకు. జమీందారుగారి యింటి ఛాయలకు పోవటమే మానుకుంది. చక్కగా ముచ్చటగా కనిపించే చిన్న జమీందారుగారు చిన్నరాణిగారు ఒకర్నొకరు ఒదిలేసు

# విడాకులు

19-వ పేజీ తరువాయి

కున్నారంటే (విడాకులనేకంటె యిలా అంటేనే తనకు సరిగ్గా బోధపడుతుంది.) ఆయింటిమీద పిడుగు పడ్డట్టుగానో, లేక ఆయింటిని ఏదో భూతం ఆవహించినట్టుగానో ఉంది సోమాలుకు. వీరిగాడు చెప్పే మాటలకు వినుక్కునేది కూడాను అనేకమార్లు. అయిదుగురు భర్తలను పెళ్ళాడిన సినీతారను ద్రౌపతి పోల్చిన ఉదంతం వినగానే 'మన పురాణాలంటే చాల భక్తిగల దనడంవల్ల రోషంతో, 'ద్రౌపదిలాంటి ప్రతివతను అలాంటి నీతి జాతిలేని ఆడదానితో సమం సేయడానికి ఆళ్ళు మనసెలా వచ్చిందంట ? ఆ పాండువులోళ్ళు జరిగిందేమిటో సరిగ్గా సెప్పకుండా కుంతీదేవికి అజ్జమడికో తాయిలం దొరికిందని సెప్పారు మరి. అప్పుడు కుంతీదేవి అలా ఆయితే అందరూ సమానంగా పంచుకోండి నాయనల్లారా అంది కన్నతల్లి ఆగ్నె ఏం సేస్తారుమరి. అయిదుగురు కలిసి పెడ్లాడారు. అందరితోనూ సమానంగానే కాపరం సేయలేదేటి ద్రౌపతి ? అందుకే ప్రతివ్రత" అంది.

* * *

ఆరోజు సోమాలుకు కూలిదొరికేరోజు. వీరిగాడు ఏరోజుకూలి ఆరోజు తెచ్చుకుంటాడు. సాధారణంగా యిద్దరకు గడవడానికి అది సరిపో

ప్రియుడు : సీతా ! మొన్న నీతో సినిమాకి వచ్చిన అమ్మాయి చాలా బాగుంది ! ఎవరు ఆ అమ్మాయి ?

ప్రేయసి : మా అమ్మ...

కె. రంగారావు

తుంది. అందువల్ల సోమాలు తనకూలి వారానికో పక్షానికో ఒకసారి ఉమ్మడిగా తీసుకుంటుంది. దానిని నిలవచేయడమో, లేక దేనికైనా పెద్ద ఖర్చులకు వాడుకోడమో చేస్తుంటారు. ఆరోజుకూలి అందగానే యింటికి రోజాకంటె ముందుగానే బయలుదేరింది సోమాలు. మధ్యదారిలో కిరాణా కొట్టువద్ద వాసన సబ్బొకటి కొన్నది. ఇంటికి చేరగానే శుభ్రంగా స్నానంచేసి ఉతికి యిస్త్రీ చేసిన తెల్లటి బట్టలు కట్టుకొంది. దొడ్లోని సన్నజాజులు తలలో తురుముకొంది. గుడిసె తలుపు బారుగా తీసి మొగుడికోసం ఎదురు చూడసాగింది రోజా ప్రొద్దువాలకుండానే యింటికి చేరుకునే వీరిగాడు ఆ రోజు చీకటి పడుతున్నా రాలేదు. వీరిగాడితో పనిచేసే కొందరు ఆ దారిన పోతుంటే పలుకరించి అడిగింది సోమాలు వీరిగాడి గురించి. తనకంటె ముందుగానే వెళ్ళాడని వారంతా చెప్పారు. మనసులో ఏదో బెదరు ప్రారంభమైంది సోమాలుకు. పూర్తిగా చీకటి పడిపోయింది లోపలికివెళ్ళి కిరసనాయిలు దీపం వెలిగించి తిరిగి గుమ్మం వద్దకు వచ్చి నిలబడింది. అప్పుడే అటువెళుతున్న వీరిగాడితోటి పనివాడిని చూచి,

"అన్నా, అడి జాడేమైనా తెలుసా ? కేకవేసింది.

పోతున్నవాడల్లా ఆగి, "ఎవరూ, యీరిగా ఆడెప్పుడో ఎల్లిపోయాడు ఆడికీమధ్య యి కుల సంబడం పట్టుకుంది. ఏడపోయాడో ఏ అని నవ్వాడు.

ఆ మాటలకు వీరిగాడు విడాకులగురించి కబుర్లన్నీ యింకా మనసులో మెదులు తూ వల్ల తనూ నవ్వింది సోమాలు. ఆ విషయం యింకా మాటలు పెరిగి మరికొంతసేపు కున్నారు యిద్దరూను.

ఆ పనివాడు వెళ్ళిన కొంతసేపటికి వి వీరభద్రావతారమెత్తి విసురుగా వచ్చి పి మీద విరుచుకు పడ్డాడు.

"ఏమే, ఏ రంకు మొగుడికోసమే యీ రం అంతావు ? నీ కల్లిబొల్లి కులాసా క పడి ఎంత మోసపోయాను ? నీ సంగతం పెట్టాలేనే యియ్యాళ దూరంగా అద ఎంతమంది మగాళ్ళేనీకు ? నీ యికయిక సకలు తీరడానికి ఎంతమంది కావాలే నీకు జావని. ఏమో అనుకున్నాను...."

ఆకాశం విరిగి మీద పడ్డట్టయింది లుకు. నోటమాట రాలేదు. వీరిగాడు తొక్కుతూ ఏవో మాటలు గట్టిగా అ ఉన్నాడు. సోమాలు అలాగే కూలబడిపో మాటలు చెవిని బడడం మానివేశాయి. ఎటో శూన్యంలోకి చూస్తున్నట్టున్నాయి ఎంత సేపయిన్నదో తెలియదు. తెలివివచ్చే సరికి వీరిగాడు మంచంమీద పడుకొని

"కూడుతిని పడుకో" నెమ్మదిగా అంది సోమాలు.

ఆ మాటలు వింటూనే వీరిగాడు మంచంమీదనుండి లేచి,

"ఏటి, నీ సేతికూడా ? నీతిలేనిదాని సే అది ఈ జనంనుండి జరగదు. ఈ జ నువ్వు నా కక్కర్లేదు" అన్నాడు.

ఆ మరునాడు ఉదయం సోమాలు లుగా పనిలోకి బయలుదేర బోయింది. 'పందూ పుల్ల' యివ్వలేదు.

"ఆగు ." గర్జించాడు వీరిగాడు మీదనుండి.

సోమాలు ఆగింది అటు తిరగకుండా

"ఇయ్యాళతో మనసంగతి తేలిపోవాలి. వెల్లడం మానేయి"

ఎటో చూస్తూ అలాగే కూర్చుండి సోమాలు. కాలకృత్యాలన్నీ తీర్చుకొని తరువాత వచ్చాడు వీరిగాడు.

"నడు" అన్నాడు సోమాలుతో.

ఎక్కడికో అడుగకుండానే నడిచింది

ఆ గ్రామంలో ఏమైనా పిర్యాదుల గ్రామమునసబు, కరణం, మరికొంద యతీ సభ్యులుకలిసి, విచారణచేసి, తో లిస్తుంటారు. పట్టణాల్లోలాగ ప్లీడర్లు ఫీ స్తాలతో కూడిన ఖరీదైన వ్యవహారం చవుకగా తేలిపోయే న్యాయ విచారణ వల్ల బీదా బిక్కిజనం అంతా యిక్క

తెయ్యవు. అదృష్టవశాత్; కన్నీరు—పెట్టకు" అన్నాడు.

కానీ, జోన్ కన్నీరు—పెట్టడం మానలేదు. ఆ రాత్రి డాసెల్వాని కొట్టి ఏడువందల రూపాయలు లాక్కున్నది తనేనని తిరిగి చెప్పాడు.

డాసెల్వా కొయ్యబారిపోయాడు. తన చెవుల్ని తనే నమ్మలేనట్టు ఉండిపోయాడు. ఆనక తమాయించుకుని, చెమ్మగిల్లిన కళ్లతో—"అయితే మరీ మంచిది. మన కష్టార్జితం మూడోవాడెవ్వడూ అనుభవించలేదు. నా ప్రాణస్నేహితుడివి నువ్వే అనుభవించావు. నా కదే చాలు" అన్నాడు గంభీరంగా.

జోన్ ఓ క్షణం అలాగే ఉండిపోయి, ఆనక ఎగిరి గంతేసి "మిస్టర్ డాసెల్వా! ఈ విడ్డూరం విన్నావా ? నిన్ను చంపానన్న నేరంమీద నాకు పది హేను సంవత్సరాలు శిక్ష వేశారు. కానీ, నువ్వు చావలేదు.—బ్రతికే ఉన్నావు" అని అరిచాడు.

* * *

ఆనాడు తను డాసెల్వాని కొట్టి పారిపోతుండగా చెరుకు—తోటలో పని చేసుకునేవాళ్లు తనని చూసి వెంట పడి, పట్టుకున్నారనీ, రెక్కలు విరిచి స్టేషనుకి లాక్కెళ్లారనీ, దారిలో స్పృహతప్పి అచేతనంగా పడున్న డాసెల్వా శరీరాన్ని చూసి, బహుశా అతను చచ్చిఉంటాడని ఊహించి, అతన్ని చంపినదీ తనే అయిఉంటాడని నిర్ణయించి, తనమీద ఒక దొంగతనం, ఒక హత్యానేరం మోపారనీ చెప్పాడు.

* * *

# జరగని హత్య

17—వ పేజీ తరువాయి

పోలీసులు శవాన్ని వెతకడానికి ఆ స్థలానికి వచ్చి, డాసెల్వా అక్కడ లేకపోవడంవల్ల బహుశా వంటకాలువలో పడి కొట్టుకుపోయిఉంటాడని నిర్ధారణ చేసిఉంటారు.

* * *

జోన్ అమితానందంతో గంతులు వేశాడు. తను ఎవర్నయితే చంపాడని పేరుపడ్డాడో, ఏ నేరంకోసం జైల్లో పడ్డాడో, ఆ నేరం నిరాధారం అయింది. పైగా, హతు డనుకున్నవాడు—తన ఆప్తమిత్రుడు—డాసెల్వా సజీవంగా తన కళ్ల ఎదుటే ఉన్నాడు

స్నేహితు లిద్దరూ పెరిగిన ఉత్సాహంతో ఆ గదిలో గంతులు వేశారు. ఒకళ్ల నొకళ్లు కౌగలించుకున్నారు. ముద్దులు — పెట్టుకున్నారు. కుషీగా నాట్యం చేశారు.

అన్నీ అయ్యాక, జైల్‌గార్డుని పిలిచి అవసరంగా వార్డెన్ని కలవాలని చెప్పారు.

ఈ కేసు దర్యాప్తు మళ్లీ నా చేతుల్లో[...] వచ్చింది. చివరికి జోన్, డాసెల్వా చెప్పినవన్నీ[...] యదార్థాలని ఋజువయింది. చేయని హత్యక[...] బంధించిన కారణంగా, ఓ చిన్న క్షమార్పణ చెప్ప[...]కుని, జోన్ని జైల్లోంచి విడుదల చేశాము.

జోన్ విడుదలయ్యేనాడు కంట—తడి—పెట్టు[...]కుని, తన ప్రాణస్నేహితుడు డాసెల్వా విడు[...]లయ్యేవరకు గొడ్డులా పనిచేసి, అతనివద్ద తన[...]రించిన డబ్బు కూడబెట్టి చెల్లిస్తానని వాగ్దా[...] చేశాడు. ఇంకా డబ్బు కూడపెట్టి లోకంల[...] లేనంత ఆనందాన్ని తన స్నేహితునికి అంటకట్టా[...]ననీ, అతను విడుదలైననాడు ఘనంగా స్వాగత[...] ఇస్తాననీ, పంచభక్ష్య— పరమాన్నాలతో భోజన[...] పెడ్తాననీ, "సుఖం" కలుగజేస్తాననీ దారుణమై[...] ప్రతిజ్ఞలు చేశాడు.

ఆరేళ్ల తరువాత డాసెల్వా విడుదల అయ్యా[...] జోన్ అక్షరాలా తను చెప్పినట్టే చేశాడు.

ఎప్పుడైనా మానసిక శాంతిని కోల్పోయి[...] నిస్పృహగా ఉన్నప్పుడు నాకు డాసెల్వా—జో[...] కథ గుర్తుకు వస్తుంది భగవంతుని లీల—మ[...] అనుకున్నదానికీ, దైవ ప్రేరణకీ ఎంత తేడా[...] అనిపిస్తుంది నాకు.

---

తీర్పులకు కట్టుబడి ఉంటారు.

వీరిగాడు సోమాలుతో కలసి అటువంటి విచారణలు జరిగే గ్రామచావడికి వచ్చాడు.

"ఏం కావాలి?" ప్రశ్నించాడు గ్రామమునసబు ముందు తొట్రుపడి తరవాత కోలుకొని, "యిడాకులు" అన్నాడు వీరిగాడు

అక్కడ ఉన్నవారంతా ఒకరి మొగాలొకరు చూచుకొన్నారు.

"ఏం జరిగింది ?" మళ్ళీ ప్రశ్నించాడు మునసబు

ముందురోజు సాయంత్రం జరిగినదంతా వివరించాడు వీరిగాడు.

ఇక్కడ జరిగే న్యాయవిచారణలో సాధారణంగా ఎక్కువ ప్రశ్నలుండవు. వాది ప్రతివాదుల అభిమత మేమిటో తెలుసుకోడానికి కావలసిన ప్రశ్నలు వేస్తారు. ఇద్దరకూ అంగీకారమయే విధానం ఏదైనా దృష్టిలో పడితే దానినే శకీమని తీర్పు యిచ్చేస్తారు

"నీవు చెప్పేదేమైనా ఉందా ?" అని ప్రతివాది అయిన సోమాలు నడిగాడు మునసబు.

అప్పటికి వీరిగాడు చేస్తున్నదేమిటో పూర్తిగా అవగతమయింది సోమాలుకు. శరీరంలోని అన్ని జ్ఞానేంద్రియాలు మొద్దువారినట్లయ్యాయి. మాట్లాడాలంటే పెదవులు చాల బరువుగా తోచాయి. ఏమని చెప్పాలి వీళ్ళకు ? ఇదంతా నిజంకాదని చెప్పాలా ? అది వీరిగాడికి మాత్రం తెలియదూ ?

"మను యిరిగినప్పుడు నేసెప్పేదేమీ లేదు. నే నెలాగో బతక్కపోను. మా యిట్టం." అంది నెమ్మదిగా తలవంచుకొని.

విచారణదార్లకు కావలసిన సమాధానం దొరికింది.

# విడాకులు

"మీరిద్దరూ బయటకుపోయి మళ్ళీరండి. తీర్పుచెప్పుతాం." అన్నాడు మునసబు. తరువాత యీ విధంగా తీర్పు యివ్వబడినది.

"మీకు విడాకులు యిస్తున్నాం. అనగా యీ క్షణంనుండి మీరిద్దరు భార్యాభర్తలుకారు. అయితే వీరిగాడు సోమాలుకు ప్రతినెలా పది రూపాయలు మనోవర్తి యీయవలసి ఉంటుంది ఇకమీరు వెళ్ళిరావచ్చు."

వీరిగాడు ముసిముసి నవ్వులు నవ్వుతూ సోమాలువైపు చూచాడు సోమాలు తలవంచుకొనే ఉంది. ఎవరివైపూ ముఖమెత్తి చూడలేదు. నెమ్మదిగా అడుగులు వేసుకొంటూ తను పని చేసే పొలంవైపు నడిచింది.

గాలి స్తంభించిపోవడంవల్ల చుట్టుపట్ల ఉన్న చెట్ల ఆకులన్నీ వాలిపోయి ఉన్నాయి. ఎక్కడా సంచలనంలేదు. అప్పుడప్పుడు అక్కడక్కడ పక్షుల కిలకిలలు తప్ప మరేశబ్దమూ లేదు. సోమాలు ఒక్కర్తే బరువుగా అడుగులు వేసుకుంటూ నడుస్తోంది ఆ రోడ్డుమీద. ఎందుకిలా జరిగిందో అసలు ఎలా జరిగినదో యిదంతా అర్థంకావడం లేదు సోమాలుకు. వీరిగాడి లాటి మనిషి ఎక్కడా దొరకడు. ఎంతో చక్కటిమనసు. మరెవరైనా పడతిమీదకు మనసుపోయిందా ? అదీ నమ్మ శక్యంకాదు. "సోమాలు, నువ్వే నా ప్రపంచం" అన్నాడు ఎన్నోసార్లు వీరిగాడు తనతో. జమీందారుగారి యింటిని ఆవహించిన భూతమే తమనూ ఆవహించిన దనుకొంది.

నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ ఎవరో మనిషి త్వర త్వరగా నడచి వస్తున్న పాదాల చప్పుడు వినిపించింది. అవి తనకు పరిచయమైన అడుగుల సవ్వడులే తన వీరిగాడే నడచి వస్తున్నాడు. ఇ[...] తనతో ఏమిపని ?

"ఏవండోయ్, శామలమ్మగోరూ" పిల[...] వినిపించింది. తమాషాగా పిలుస్తున్నాడు [...] ఏమీ కానటు అవును ఏమీ కాకుండా చేసుక[...]డుగా తను ఆగలేదు.

"ఏవండోయ్, కుమారి శామలమ్మగోరూ మోతో కాసింత మాటాడాలి ఆగండి." అని [...] వినిపించింది. ఈసారి బాగా దగ్గరకు వచ్చేశా[...] ఆగక తప్పలేదు సోమాలుకు తలవోరగా ప్రక[...] తిప్పి చూసింది.

"ఏవండి, కుమారి శామలమ్మగారు ! మ[...] శానా మంచి అమ్మాయిగోరని ఆడు సెప్పాడ[...] అదే.... మా మాజీభర్త.... యీరిగాడు. అ[...]సేత మీరు నన్ను పెళ్లి చేసుకుంటారేమో అడగాలని...."

సోమాలు తల మరికొంచెం పైకెత్తి చూచి[...]

"అమెరికా వోళ్ళ రూల్సు ప్రకారం యి[...]లిచ్చుకోగానే మీరు తిరిగి పెళ్లికాని పి[...]జమయిపోయారు అంటే కుమారి శామలవ[...]రయినారన్నమాట. ఇప్పుడు మిమ్మల్నెవ[...] పెళ్లి సేసేసుకోవచ్చు. మా అంటి మంచి అమ్మా[...] ఎవరికి అక్కర్లేదు ? అందుసేత మరోడెవ[...] అడిగేలోగానే నన్ను పెళ్లి చేసుకోమని అడు[...]మని . ."

సోమాలుకు మళ్ళీ కొత్త పెళ్ళికూతురయి[...] సిగ్గు ముంచుకొచ్చింది.

"నీ యిడాకుల సంబడం తీరిందా ?" మెల్లిగా గొణిగింది

రయ్‌మని చల్లటిగాలి తెరతో చెట్లలో [...] కలిగింది.